# SREE CHAITANYA COLLEGE OF ENGINEERING

Lmd Colony Karimnagar

## DEPARTMENT OF CSE & IT

PRESS COVERAGE ON MOBILE APP WORKSHOP

Date:10-08-2014

# సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకోవాలి



మొబైల్ యాప్స్‌ను చూపుతున్న విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

**ఎల్.ఎం.డి., న్యూస్‌టుడే:** విద్యార్థులు సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకోవాలని శ్రీ చైతన్య విద్యా సంస్థల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ ముద్దసాని రమేష్‌రెడ్డి కోరారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య యంత్ర కళాశాలలో గత మూడు రోజులుగా 'మొబైల్ యాప్ డెవలప్‌మెంట్' అనే అంశం పై నిర్వహించిన వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రమేష్‌రెడ్డి మాట్లాడుతూ నూతన పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవడం ద్వారా సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేసేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఐటి ఇండియా టెక్నాలజీ శిక్షకుడు మణికంఠ మాట్లాడుతూ..అండ్రాయిడ్, ఐఓఎస్ అండ్ విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్స్, అండ్రాయిడ్ ఆర్కిటెక్చర్, ఆప్ ఇన్వర్టర్, సైకిల్స్, ఫోన్‌కాల్ అండ్ పేయింట్ అంశాల పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రధానాచార్యుడు ఆర్‌వీఆర్‌కే చలం, విభాగాధిపతి సతీష్‌కుమార్, సమన్వయకర్తలు సంజయ్, రవికుమార్, సుమలత, ప్రత్యూష, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'శ్రీ చైతన్య'లో ముగిసిన వర్క్‌షాప్



వర్క్‌షాపులో పాల్గొన్న విద్యార్థులు

తిమ్మాపూర్: మండలంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మొబైల్ ఆప్ డెవలప్‌మెంట్‌పై మూడు రోజులుగా నిర్వహిస్తున్న వర్క్‌షాపు శనివారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ ముద్దసాని రమేశ్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. రిసోర్స్ పర్సన్ మణికిరణ్ మాట్లాడుతూ విద్యార్థికి కావాల్సిన నాలెడ్జ్‌ను మొబైల్ అప్లికేషన్స్‌తో సెల్‌ఫోన్ ద్వారా నేర్చుకోగలుగుతున్నారన్నారు. ఏ విద్యార్థి అయినా టెక్నాలజీపై పూర్తి అవగాహన కల్గి ఉన్నప్పుడే ఉద్యోగం పొందడం సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలం, హెచ్‌వోడీ సతీశ్‌కుమార్, కో ఆర్డినేటర్స్ సుమలత, రవికుమార్, మృత్యుంజయ్, ప్రత్యుష, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలి

తిమ్మాపూర్ :

విద్యార్థులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాల సెక్రెటరీ ముద్దసాని రమేశ్‌రెడ్డి అన్నారు. కాలేజీలో మొబైల్ ఆప్స్‌పై మూడు రోజులపాటు నిర్వహించిన వర్క్‌షాప్ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్క్‌షాప్‌లో ఆండ్రాయిడ్ ఐవోఎస్, విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్స్, ఏపీపీ ఇన్వర్టర్, ఫోన్‌కాల్ అండ్ పేయింట్‌తోపాటు పలు అంశాలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. అవగాహన కల్పించిన ఐటి ఇండ్యా టెక్నాలజీ ట్రెయినర్ మణికిరణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి వర్క్‌షాప్‌లు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్‌వీఆర్‌కే చలం, హెచ్‌వోడీ బి.సతీష్‌కుమార్, కో ఆర్డినేటర్లు మృత్యుంజయ్, రవికుమార్, సుమలత, ప్రత్యూష, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



కాలేజీ ఫలితాలను మొబైల్ ఆప్‌లో చూపిస్తున్న విద్యార్థులు, లెక్చరర్లు